
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 36.6, కనిష్ఠం 21.4



నిజామాబాద్
జిల్లా వార్తలు
5
ఆదివారం 2 మార్చి 2025



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

సాగునీటి సమస్య తలెత్తితే అధికారులదే బాధ్యత

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

బోధన్‌రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడైనా సాగునీటి సమస్య ఉత్పన్నమైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణి స్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. విధుల పట్ల అలస త్వ వైఖరిని ప్రదర్శిస్తూ సాగునీటి సరఫరాను సక్రమంగా పర్యవేక్షించక పోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బోధన్ పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి కలెక్టర్ శనివారం ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ ప్రాజెక్టులు, చెరువులు, కాల్వ ల కింద ఆయకట్టు కలిగిన పంటల పరిస్థితి, అందుబాటులో ఉన్న సా గునీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. గతేడాదితో పోలిస్తే ప్రధాన జలాశయాలైన శ్రీరాంసాగర్, నిజాంసాగర్‌లతో పాటు చెరువుల లో నీటి నిల్వలు ఈసారి ఒకింత ఎక్కువ మొత్తంలోనే అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. చివరి ఆయకట్టు వరకు సాగు జలా లు అందేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని, ఎగువ ప్రాంతాలలో నీటి చౌర్యం జరగకుండా నిఘా కొనసాగించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. సాగునీటి పంపిణీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ సీఈలకు సూచించారు. గతేడా ది రబీలో 63వేల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగించగా ఈసారి 77వేల మెట్రిక్ టన్నులకు ఎరువుల డిమాండ్ పెరిగిందని వివరించారు.

పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న దృష్ట్యా పన్ను వసూళ్ల ను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పాటు ఇతర సంస్థల నుండి రావాల్సిన ఆస్తి పన్నును ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నూటికి నూరు శాతం వసూలు చేసేలా స్పె షల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాలూర పీహెచ్‌సీ తనిఖీ

సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. మందుల స్టాక్, వైద్యు లు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఇటీవలి కాలంలో పీహెచ్‌సీని సందర్శించారా అని ఆరా తీశారు. శిథిల దశకు చేరుకున్న పీహెచ్‌సీ పాత భవనాన్ని పరిశీలించి కొత్త భవనం మంజూరీ వివరాల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



- నవీపేట మార్కెట్‌లో మేకలు, గొర్రెల క్రయవిక్రయాలు ఇలా..

భారీగా ధరలు పెంచారు..

: మహేష్, వ్యాపారి, కరీంనగర్



కొన్నేళ్లుగా ఈ మార్కెట్‌కు వచ్చి మేకలు, గొర్రెలు కొనుగోలు చేస్తున్నాం. కరీంనగర్‌లో వ్యాపారులకు సరఫరా చేస్తున్నాం. ఎప్పుడులేని విధంగా ఈ వారం భారీగా ధరలను పెంచారు. రంజాన్‌తో పాటు పెళ్లిళ్ల కూడా ఉండటంతో మేక, గొర్రెలకు వెయ్యి నుంచి రెండువేల వరకు ధరలు పెంచారు. తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేసి తీసుకువెళ్తున్నాం.

గొర్రెలు, మేకలకు డిమాండ్ పెరిగింది..

: మౌలానా, వ్యాపారి ధర్మాబాద్



చికెన్ అమ్మకాలు తగ్గడం వల్ల గొర్రెలు, మేకలకు డిమాండ్ పెరిగింది. గతంలో తాము తీసుకువచ్చిన గొర్రెలు, మేకలు అదేరోజు అమ్మకాలు అయ్యేవి కావు. కొన్ని మిగిలిన వాటిని తీసుకువెళ్లేవాళ్లం. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. తీసుకువచ్చిన గొర్రెలు, మేకలు ఒకేరోజు అమ్మకాలు అవుతున్నాయి. పెళ్లిళ్లు, రంజాన్ రావడం వల్ల వెయ్యి నుంచి రెండువేల వరకు ధరలు పెరిగాయి.

మటన్ మహా ప్రియం

- కోళ్లకు వ్యాధుల వదంతులతో గొర్రెలు, మేకలకు పెరిగిన డిమాండ్
- రంజాన్, పెళ్లిళ్లు, శుభకార్యాలతో నవీపేట మార్కెట్‌లో జోరుగా క్రయవిక్రయాలు
- గతంతో పోలిస్తే మేకలు, గొర్రెలకు వెయ్యి నుంచి రెండువేల రూపాయల వరకు పెరిగిన ధరలు
- నవీపేట మార్కెట్‌లో ఒకేరోజు 20వేలకు పైగా గొర్రెలు, మేకల అమ్మకాలు

నిజామాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మటన్ ధర రోజురోజుకూ పిరమవుతోంది. బర్డ్ ఫ్లూ భయంతో మాంసం ప్రియులు కోడి మాం సాన్ని తగ్గించి మేక, గొర్రె మాంసం తినేందుకు మొ గ్గుచూపుతున్నారు. వ్యాధుల వదంతులతో చికెన్ అమ్మకాలు మందగించడంతో గొర్రెలు, మేకలకు వెయ్యి నుంచి రెండువేల వరకు ధరలు పెంచి విక్ర యిస్తున్నారు. మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న గొర్రెలు, మేకల కొనుగోలు కోసం కరీంనగర్, హైదరాబాద్ నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. రంజాన్, పెళ్లిళ్లు, శుభకార్యాలతో మేకలు, గొర్రెలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఆది వారం నుంచి రంజాన్ మొదలవుతుండటంతో ఎక్కు వగా కొనుగోలు చేస్తున్నారు. రంజాన్‌కు హలీమ్ డిమాండ్ ఉండటంతో గొర్రెలకు అధిక ధర పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. గడిచిన పదిహేను రోజులుగా చికెన్ అమ్మకాలు తగ్గగా మటన్ అమ్మకాలు భారీగా పెరిగిపోయాయి.

నవీపేట అంగడి ఫేమస్

జిల్లాలోని నవీపేట అంగడి మేకలు, గొర్రెల అమ్మకాలకు ఫేమస్. ప్రతీ శనివారం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, మహారాష్ట్ర నుంచి ఎక్కు వగా గొర్రెలు, మేకలు తీసుకువచ్చి అమ్మకాలు చేస్తా రు. ప్రతీ వారం ఈ మార్కెట్‌లో పదివేల నుంచి పదిహేను వేల మధ్య మేకలు, గొర్రెల అమ్మకాలు జరుగుతాయి. నవీపేట మార్కెట్‌లో ఈ వారం భారీగా ధరలు పెరిగాయి. ఈ ఒక్కరోజే 30వేలకు పైగా మేకలు, గొర్రెలు మార్కెట్‌కు తరలివచ్చాయి. అధికారుల అంచనాల ప్రకారం ఒకేరోజు 20వేలకు పైగా మేకలు, గొర్రెలు అమ్మకాలు జరిగాయి. కోళ్లకు వ్యాధుల ప్రచారంతో ఈ వారం కూడా గొర్రెలు, మేక లకు డిమాండ్ పెరిగింది. ఈ మార్కెట్‌లో రెండు వారాల క్రితం పది నుంచి 12 కిలోల గొర్రెలు, మేకలు రూ.8వేల నుంచి రూ.9వేల మధ్య అమ్మ కాలు జరగగా ప్రస్తుతం రూ.10వేల నుంచి రూ.11వేల మధ్యన అమ్మకాలు జరిగాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలతో పాటు రంజాన్ కూడా ఉండటంతో ఎక్కువగా వ్యాపారులు వచ్చారు. రంజాన్ సందర్భం గా హలీమ్ తయారీ చేసేందుకు గొర్రెలను ఎక్కువగా కొనుగోలు చేశారు. గతంలో 8వేలకు అమ్మకాలు జరిగిన గొర్రెలు ఈ దఫా పదివేల వర కు అమ్మకాలను చేశారు. చికెన్ ధరలు కిలోకు భారీగా తగ్గించినా.. మటన్ ధరలు మాత్రం పెరిగా యి. కిలో మటన్ పదిహేను రోజుల క్రితం రూ.800 నుంచి రూ.840 వరకు నిజామాబాద్ నగరం పరిధి లో అమ్మకాలు జరగగా.. ప్రస్తుతం రూ.900 వరకు అమ్ముతున్నారు. కొన్నిచోట్ల ఇంకా పెంచి అమ్మకాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో కిలో రూ.650 నుంచి రూ.700 వరకు అమ్మకాలు చేయగా ప్రస్తుతం రూ.750 నుంచి 780 మధ్యల కిలో అమ్మ కాలు చేస్తున్నారు. మేక పోతులతో పాటు గొర్రె పొట్టేలకు కూడా భారీగా డిమాండ్ పెరిగింది. గతం లో 10వేలకు వచ్చిన పొట్టేలు ప్రస్తుతం 11 నుంచి 12వేల వరకు ధరలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

పెరిగిన చేపల ధరలు

చేపల అమ్మకాలు కూడా ఎక్కువ అయ్యాయి. గతంలో కిలో రూ.150 వరకు అమ్మకాలు చేసిన చేపలు ప్రస్తుతం రూ.200 వరకు అమ్మకాలు చేస్తున్నారు. కొన్ని చేపల రకాలు గతంలో రూ.400 కిలో అమ్మకాలు చేయగా ప్రస్తుతం రూ.500 వరకు అమ్ముతున్నారు. కోళ్లకు వచ్చిన వ్యాధులు తగ్గిన ప్రస్తుతం మా త్రం అమ్మకాలు పెరగకపోవడం వల్ల మటన్, చేపలకు డిమాండ్ పెరిగింది. జిల్లాలో నవీపేటతో పాటు నందిపేట, ఇతర మార్కెట్‌లో కూడా గొర్రెలు, మేకలకు ధర భారీగా పెరిగింది. నవీపేట మార్కెట్‌లో ప్రతీవారం ఎక్కువ మొత్తంలో గొర్రెలు, మేకలు అమ్మకాలు జరుగుతున్నా అనుకున్న విధంగా మాత్రం ఏర్పాట్లు లేవు. తాగునీటితో పాటు అన్ని సమస్యలే ఉన్నాయి. మార్కెట్ అమ్మకాలు ప్రతీవారం పెరుగుతున్నా ప్రస్తుతం ఉన్న మైదానం సరిపోవడం లేదు. ఎండలు పెరిగిపోవడం శనివారం అంగడి కోసం ముందురోజే గొర్రెలు, మేకలు తీసుకువస్తున్న వ్యాపారులు సరైన పరిస్థితు లు లేక ఉండేందుకు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ మార్కెట్‌లో 20వేలకు పైగా గొర్రెలు, మేకలు అమ్మకాలు కాగా ఈ ఒక్కరోజే 20కోట్ల మేర వ్యాపారం జరిగినట్లు వ్యాపారులు అంచనా వేస్తున్నారు. మార్కెట్‌కు కూడా ఆదాయం కూడా పెరిగినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్‌లో ఏర్పాట్లను ఎక్కువ చేస్తే వ్యాపారులతో పాటు కొను గోలు దారులకు ఇబ్బందులు తప్పే అవకాశం ఉంది.





రంజాన్ మాసం ప్రారంభం

- నేటి నుంచి ఉపవాస దీక్షలు
- ఇఫ్తార్, సహర్ వేళల్లో సైరన్ కూతలు

కమ్మర్‌పల్లి/నాగిరెడ్డిపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం వచ్చేసింది. శనివారం రాత్రి నెలవంక దర్శనం ఇవ్వడంతో ఆదివారం ఉదయం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నెల రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ రంజాన్ మాసంలోనే అవతరించబడింది. దైవప్రవక్త హజ్రత్ మహమ్మద్ ముస్తాఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై ఖురాన్‌ను సృష్టికర్త అల్లాహ్ అవతరింపజేశారని ముస్లింల విశ్వాసం. రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించబడటంతో ఈ మాసానికి అత్యంత ప్రాధాన్యం కలిగింది. దీంతో రంజాన్ మాసంలో ప్రతీ ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దీక్షాపరులు ప్రతిరోజూ ఐదుసార్లు నమాజ్ చేస్తూ, ఖురాన్‌ను పఠిస్తూ, దైవ చింతనలో గడుపుతారు. ప్రతిక్షణం అల్లాహ్ నామస్మరణతో నిమగ్నమవుతారు. ప్రతిరోజూ సహర్, ఇఫ్తార్ సమయాల్లో మసీదుల నుంచి వచ్చే సైరాన్ కూతలతో పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలు మార్మోగనున్నాయి.

కఠోర ఉపవాస దీక్షలు..

ముస్లింలు వయో, లింగ బేధం లేకుండా రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు. సూర్యోదయానికి ముందే తెల్లవారు జామున రంజాన్ మాసపు ప్రత్యేక క్యాలెండర్ ప్రకారం నిర్దీత సమయానికి సహర్ వేళలో భోజనం ముగించుకుని అప్పటి నుంచే ఉపవాస దీక్షను ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం సూర్యాస్తమయం అయ్యాక ఇఫ్తార్‌తో దీక్షను ఖర్జూర, డ్రై ఫ్రూట్స్, వివిధ రకాల పండ్లతో విరమిస్తారు. ఉపవాస దీక్షతో సర్వపాపాలు తొలగిపోతాయని ముస్లింల విశ్వాసం.

రంజాన్ వేళలు

ఆదివారం	సోమవారం
ఇఫ్తార్	సహర్
సా.6.28	ఉ.5.11



ప్రజలను దోప్పిపాడవడంలో, పరోక్షంగా వారి లోపాలను ఎత్తిచూపడంలో ఆసక్తి కనబరిచే ప్రతి ఒక్కరికీ వినాశనం తప్పదు

దరఖాస్తుదారులకు సదుపాయాలు కల్పించాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసు కొని వైకల్య నిర్ధారణ కోసం హాజరయ్యే వారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మం తు అధికారులను ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవలే యూనిక్ డిజేబిలిటి ఐడీ (యూడీఐడీ) పోర్టల్‌ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో చేప ట్టాల్సిన చర్యల గురించి శనివారం సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కలెక్టర్లు, డీఆర్‌డీవోలు, డీడబ్ల్యూవోలకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశా రు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వీసీలో పాల్గొన్నారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో సమావేశమై సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుంచి యుడిఐడీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తులు చేసుకు నేలా చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో నేరుగా కానీ మీసేవ కేంద్రా లలో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి ఎస్ఎంఎస్ ద్వారా సదరం క్యాంపుకు ఎప్పుడు హాజరుకావాలనే సమాచారం తెలియజేయడం జరుగు తుందన్నారు. అయితే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ మేరకు మీసేవ ఆపరేటర్లకు శిక్షణ అందించాలని సూచించారు. ఇప్పటి వరకు ఐదు రకాల కేటగిరిల వారికే మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యుడిఐడి పోర్టల్‌లో 21 రకాల కేటగిరిలను చేర్చారని కలెక్టర్ వివరించారు. తలసేమియా, ఆటిజం, యాసిడ్ బాధితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ జరిగిన మీదట సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపేన పోస్టల్ శాఖ ద్వారా ఇంటి చిరునామాకు పంపిస్తారన్నారు. చేయూత పెన్షన్‌తో పాటు ఇతర అన్నిరకాల సంక్షేమ కార్యక్రమాల లబ్ధికోసం సదరం స్మార్ట్ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. కాగా, వైకల్య నిర్ధారణ కోసం శిబిరాలకు వచ్చే దరఖాస్తుదారులకు తాగునీరు, టాయిలెట్స్, కుర్చీలు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో సాయాగౌడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్ పాల్గొన్నారు.

బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 0.6 టీఎంసీల నీటి విడుదల



మెండోర, మార్చి1 (ఆంధ్రజ్యోతి): మండలం లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతం మహారాష్ట్రలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం కేంద్ర జల సంఘం ఈఈ వెంక టేశ్వర్లు, ఎస్సారెస్పీ, బాబ్లీ ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలో గేట్లను ఎత్తి గోదావరిలోకి 0.6టీఎంసీల నీటిని విడుదల చేశారు. తిరిగి సాయంత్రం బాబ్లీ ప్రాజెక్టు గేట్లను మూసివే సినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కాగా, ప్రస్తుతం బాబ్లీ ప్రాజెక్టు, ఎస్సారెస్పీలో పుష్క లంగా నీరు ఉందని ప్రాజెక్టు అధికారులు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఈఈ చక్ర పాణి, నాందేడ్ డీఈ ప్రశాంత్, ఏఈఈలు రవి, తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తికి పెరిగిన నీటి మట్టం..

రెంజల్: మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లను శనివారం ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో కందకుర్తి గోదావరిలో నిటి మట్టం పెరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జల వనరుల శాఖ అధికారులు 0.6టీఎంసీల నీటిని విడుదల చేశారు. దీంతో కందకుర్తి గోదావరిలో నీటి ప్రవాహం పెరిగింది. పురాతన శివాలయం పూర్తిగా నీటిని తాకి సగం వరకు మునినిపోవ డంతో నది పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్సై సాయన్నలు సూచించారు. కందకుర్తి గోదావరి బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. పుష్కర ఘాట్ల వద్దకు ఎవరూ వెళ్ల కూడదని పోలీసులు సూచించారు.

బకాయిదారులు వెంటనే ఆస్తిపన్నుచెల్లించాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్



దుకాణ యజమానులతో మాట్లాడుతున్న కమిషనర్



తినుబండారాలను పరిశీలిస్తున్న కమిషనర్

సుభాష్‌నగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బకాయిదారులు ఆస్తిపన్నును వెం టనే చెల్లించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని తిలక్‌గార్డెన్ కాంప్లెక్స్‌లో గల దుకాణ సముదాయాలను ఆయన తనిఖీ చేశారు. ఆస్తిపన్ను చెల్లించని దుకాణ యజ మానులతో మాట్లాడారు. గత కొన్ని రోజు లుగా ఆస్తిపన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దుకాణా లకు వెళ్లి వారి చెక్కులను తీసుకున్నారు. వాసవీ డిజిటల్ ఫొటో స్టూడియో రూ.2లక్షల 33వేల 730లు, భవాని డెంటల్ మల్టీస్పెషాలిటీ కేర్ రూ.7లక్షల 42వేల 552లు, ప్రియాంక స్కిన్ క్లినిక్ రూ.12లక్షల 96వేల 92లు, కేర్ డిగ్రీ కాలేజీ రూ.లక్షా 91వేల 340లు, హైటెక్ మొబైల్స్ రూ.5 లక్షల రూపాయలు బకాయిలు ఉండగా వారి నుం చి చెక్కులను తీసుకున్నారు. ఒక్కరోజే సుమారు 30లక్షల వరకు చెక్కుల రూపంలో ఆస్తిపన్ను వసూలు చేశారు. అనంతరం స్వాగత్ హోటల్‌లో ఆహార పదార్థాలను పరిశీలించారు. ఫ్రిడ్జ్‌లో నిల్వఉంచిన పదార్థాలను పరిశీలించారు. ఇందులో డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకు మార్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జైకుమార్, ఆర్‌వోలు, బిల్ కలెక్టర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు ఉన్నారు.

నవీపేటలో వరుస బైక్ దొంగతనాలు



నవీపేటలో బైక్ నుంచి పెట్రోల్‌ను అపహరిస్తున్న గుర్తు తెలియని దొంగ

● ఆందోళన చెందుతున్న స్థానికులు

నవీపేట,మార్చి1(ఆంధ్రజ్యోతి): నవీపేటలో బైక్ దొంగలు రెచ్చిపోతున్నారు. గత వారం రోజులలో దొంగలు సుమారు 10బైక్‌లు ఎత్తుకెళ్లారని స్థానికులు పేర్కొన్నారు. ఇందులో కొన్ని బైక్‌లను దొంగతనం చేసి మరో చోట వదిలేస్తుండగా మరి కొన్ని బైక్‌లను మాయం చేస్తున్నారు. ఇందులో కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తుండగా మరి కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో విషయం ఆలస్యంగా తెలుస్తుంది. గత సోమవారం రాత్రి నవీపేటకు చెందిన వసంత్ రాథోడ్‌కు చెందిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లగా బుధవారం రాత్రి నర్సింహా స్వామి అనే వ్యక్తికి చెందిన హోండా షైన్‌బైక్ అపహరణకు గురైంది. గురువారం రాత్రి శివాజీనగర్ కాలనీకి చెందిన పల్లికొండ శ్రీనివాస్‌కు చెందిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లగా అదే రోజున తడగామ కాలనీకి చెందిన గొల్ల నాగరాజు బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లి పల్లికొండ శ్రీనివాస్ ఇంటి వద్ద వదిలివెళ్లారు. శుక్రవారం రాత్రి నవీపేటకు చెందిన ర్యాగల్ల ప్రభాకర్‌కు చెందిన పల్సర్ బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఇదే ఇంటి సమీపంలో ఉన్న మరో బైక్ నుంచి దొంగలు పెట్రోల్‌ను ఎత్తుకెళ్లారు. అలాగే అదే రోజు రాత్రి సూర్యనారాయణ అనే వ్యక్తికి చెందిన బైక్‌ను ఎత్తుకెళ్లి బాసర రోడ్డు మూల మలుపు వద్ద బైక్‌ను వదిలివెళ్లారు. శనివారం ఉదయం 11గంటల సమయంలో నవీపేట మేకల సంతకు బోధన్‌కు చెందిన మహేష్ అనే మేకల వ్యాపారి బైక్‌పై వచ్చాడు. తన బైక్‌ను స్థానిక పశువుల ఆసుపత్రి పక్కన నిలిపిఉంచి మేకల సంతకు వెళ్లి తిరిగి వచ్చేలోగా ప్యాషన్ ప్రో బైక్ మాయమైంది. బైక్ దొంగతనాలకు సంబంధించి పలుచోట్ల సీసీ కెమెరాల్లో దొంగల ఆనవాళ్లు నమోదయ్యాయి. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు బైక్ దొంగల ఆచూకీపై గాలింపు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐడీ పార్టీ పోలీసు సిబ్బంది సైతం నవీపేటలో శనివారం బైక్ దొంగల ఆచూకీ గురించి గాలింపు జరిపారు. ఈ విషయంపై ఎస్ఐ వినయ్ మాట్లాడుతూ త్వరలోనే బైక్ దొంగలను పట్టుకుంటామని అన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు

ముప్కాల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): జాతీయ అంధత్వ నివారణలో భాగంగా ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో శనివారం బాల్కొండ కస్తూర్బ పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించినట్టు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రతీ గ్రామంలోని పాఠశాలకు ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో కంటి సమస్యలను గుర్తించి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ప్రతీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యడాక్టర్ గురురాజ్, మెడికల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఏఎస్ఎం స్వరూపరాణి, ఎస్.వో.భవాని, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఏర్గట్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మానాల

ఏర్గట్ల,మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌నాయకుడు రేంద్లరాజారెడ్డి తల్లి గంగవ్వ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన క్యాతం నవీన్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్, జిల్లాకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెపు గంగాప్రసాద్, మాజీజడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్, రేంద్ల రమేష్, సున్నపు అంజయ్య, కొరిపెల్లి లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సున్నపు అంజయ్య, మునీర్‌లు పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై కమిషనర్‌కు ఫిర్యాదు



మున్సిపల్ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

ఆర్మూర్‌టౌన్, మార్చి1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజారాంనగర్ శివాలయం దగ్గర ఉన్న స్థలం కబ్జాపై మున్సిపల్ కమిషనర్ రాజుకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. రాజారాంనగర్ కాలనీలో శివాలయం ఆలయం వెనుక ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ప్రయత్నం చేస్తు న్నారని, పండగలు వచ్చినప్పుడు అన్నదానాన్ని గత 20ఏళ్లుగా అట్టి స్థలంలో నిర్వహిస్తున్నామని, తక్షణమే కబ్జాకు గురికాకుండా చూడాలని కాలనీవాసులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కొట్టూరు ఆనంద్, గట్ల శ్రీనాథ్, అలిశెట్టి నారాయణ, శివాలయం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో బేటీ బచావో.. బేటీ పడావో

ఏర్గట్ల,మార్చి1(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలలో శనివారం బేటి బచావో.. బేటీ పఢావో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీడీపివో స్వర్ణలత తెలిపారు. అందు లో భాగంగా బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాలికల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణచారి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీలు చంద్రకళ, శారద, సులోచన, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్ మాల చాలా పవిత్రమైనది

బోధన్‌రూరల్,మార్చి1(ఆంధ్రజ్యోతి): హనుమాన్ మాల చాలా పవిత్రమైనదని, ప్రతి రోజు నిత్యం హనుమాన్ పారాయణం చేస్తే సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని మారుతీ మందిరంలో మార్గశిర మాస హనుమాన్ మండల దీక్ష 41రోజుల దీక్షను తీసుకునే హనుమాన్ స్వాములకు మంత్రోచ్ఛరణల మధ్య హనుమాన్ మాలను హనుమాన్ స్వాముల మెడలో వేశారు. ఉదయం పూట హనుమాన్ మాలల కార్యక్రమం అనంతరం హనుమాన్ చాలీసాను పఠించారు. హనుమాన్ చాలీసా పారాయణంతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండెటి శంకర్, బోదు శేఖర్, చందు, విజయతో భక్తులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు నివాళులు



శక్కర్‌నగర్ చౌరస్తాలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు శనివారం ఎంఆర్‌పీఎస్, మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో నగరంలోని పాత అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అసువులు బాసిన మాదిగ జాతి అమరవీరులకు ఎస్సీ వర్గీకరణను తొందరగా అసెంబ్లీలో ప్రవేశపెట్టే దిశగా మరో పోరాటానికి పిలుపునిచ్చిన మందకృష్ణ మాదిగ ఆదేశాలను పాటించి 11 శాతం రిజర్వేషన్ సాధించి అమరులకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్, సరికెల పోశెట్టి, మారుతి, శ్రీనివాస్, తెడ్డు గంగారాం, మైలారం భాను, మహేష్, యమున, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, భారతి అక్క వీరు గత 30సంవత్సరాలుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటంలో 16సంవత్సరాల క్రితం హైదరాబాద్ ముట్టడి సందర్భంగా అమరులయ్యారని రాష్ట్ర మాదిగ, మాదిగ ఉప కులాల చైర్మన్ మేడి పాపన్న అన్నారు. బోధన్ నియోజకవర్గ కమిటీ జిల్లా, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మందుగుల విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగురావు, జిల్లా అధికార ప్రతినిధి ఉప్పల రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, పెద్దింటి సురేష్, మల్లేశం, రమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● సాలూర మండల కేంద్రంలో అమరవీరులకు నివాళులు కార్యక్రమం నిర్వహించారు. వారి త్యాగమే నేటి ఎస్సీ వర్గీకరణ అని ముక్తకంఠంతో గొంతు ఎత్తి చాటారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు లింబూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో 30సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి దిలీప్ మాదిగ, విజయ్ మాదిగ, ఆంజనేయులు, సుభాష్, అశోక్, చందు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిం చారు. జిల్లా కేంద్రంలోని బోర్గాం(పి) చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నాగభూషణం ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు ఏబీసీడీ వర్గీకరణ కోసం మందకృష్ణ నాయకత్వంలో పోరాటం జరుగుతుందని అన్నారు. ఈపోరాటంలో ఎందరో మాదిగ పోరాట యోధులు అమరులయ్యారని అన్నారు. రేవంత్‌రెడ్డి మోసం చేస్తే మాదిగల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులుగంగారాం,రాములు,గంగనర్సయ్య, మల్లేష్,ఆశనారాయణ, సుజిత్, శ్రీకాంత్, కిషన్, మనోహర్, శంకర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఎస్సీ వర్గీకరణ ఉద్యమ బాటలో అమరులైన దళిత నాయకులకు డిచ్‌పల్లి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగా నేతృ త్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ పంథతోనే ఎస్సీవర్గీకరణ జరిగిందని,ఉద్యమబాటలో అమరులైన వారికి ఘననివాళ్లు అర్పించారు. అమరుల కుటుంబాలకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు నర్సయ్య, సాయిలు, సుమన్, గణేశ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, చిందుల సాయిలు, జీవన్, బాబు, వెంకట్, ప్రవీణ్ తదితరులున్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీవర్గీకరణకు తమ ప్రాణాలు అర్పించిన అమరవీరులకు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. అమరువీరులకు చిత్రపటాల వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రవి, దళిత సంఘ సభ్యులు దండు గంగాధర్, గురువయ్య, గంగాధర్,సంజీవ్,నాగభూషణం, ఆనంత్‌రావు, రాజ్‌కుమార్, మురళీ, పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 11 మంది ఉద్యమకారులు అసువులు బాసినట్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పోచారం పేర్కొన్నారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో మరణించిన ఉద్యమకారుల పేరు మీద స్థూపం ఏర్పాటు చేయడంతో పాటు వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసాయంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్‌నాయకులు శ్రీకాంత్,శ్రీనివాస్, దినేష్, సాయిలు, యాదవ్, సంజీవ్‌కృష్ణ, రాములు, సంగయ్య, తదితరులు ఉన్నారు.

ఆర్మూర్‌రూరల్: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, మాదిగ సంఘాల ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరులైన పలువురి అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1994 జులై 7న ప్రకారం జిల్లా ఇదుముడి గ్రామంలో ఎస్సీవర్గీకరణ ఉద్యమం మొదలైందని, 30ఏళ్ళ సుదీర్ఘ పోరాటంలో మాదిగ బిడ్డలు ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు చరిత్రగా అందిస్తామని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మైలారం బాలు, మాజీఎంపీపీ పస్క నర్సయ్య, రింగుల భూషణ్, గంగోని స్వామి, ఎల్.టి.కుమార్, రాములు, నర్సింలు, జంగం గోపి, మల్కన్న, భూమయ్య, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండలంలోని తొర్లికొండ గ్రామంలో ఎస్సీవర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అమరవీరుల ఫ్లెక్సీతో డప్పుల దరువుతో ఊరేగింపుగా వచ్చి అంబేద్కర్ వద్ద అమరువీరుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కనక ప్రదీప్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వరుణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సంకెపల్లి గంగాధర్, విప్లవ్, రాములు, ప్రేమ్, రాజేందర్, శ్రీనివాస్, మహేష్, సందేష్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

మెండోర: మండల కేంద్రంలో మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎస్సీవర్గీకరణ కావాలని తమ కుటుంబం కోసం ఆలోచించకుండా ఏబీసీడీ వర్గీకరణ అమలు చేస్తేనే మా మాదిగలు మాదిగ ఉపకులాలు బాగుపడతాయని ప్రాణదారం చేసిన మాదిగ అమరవీరులకు జోహర్లు, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు గుంటి నిశాంత్, మాకూవరి గణేష్, గుంటి సాయన్న, తెడ్డు శ్రీనివాస్, మాకూరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్:ఎస్సీవర్గీకరణలో ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పిం చారు. జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జాతీయ ముఖ్య సలహాదారులు దళితరత్న అవార్డు గ్రహీత ఎర్రం రాంచందర్ మాట్లాడుతూ రిజర్వేషన్ హక్కుల సాధన కోసం పోరాడి ప్రా ణాలు అర్పించిన మాదిగ వీరులను జాతి మర్చిపోదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర కార్యదర్శి దాసారం కృష్ణమాదిగ, శ్రీనివాస్ మాదిగ, జిల్లా కార్యదర్శి కంజర యాదగిరి మాదిగ, అర్బన్ ఉపాధ్యక్షుడు వినాయక్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు



మెండోరలో..



ఆర్మూర్‌లో..



డిచ్‌పల్లిలో ..



మోర్తాడ్‌లో..

విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు



హైదరాబాద్‌లో జూపార్కును సందర్శిస్తున్న విద్యార్థులు

ముప్కాల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞన విహారయాత్ర ఎంతైన అవసరమని ఎంఈవో బట్టు రాజేశ్వర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీక పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ)లో భాగంగా బాల్కొండ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్‌లోని ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా హైదరాబాద్‌లోని జూపార్క్, బిర్లా సైన్స్ మ్యూజియం, నక్షత్రశాల, బిర్లామందిర్, తదితర ప్రాంతాలను విద్యార్థులు సందర్శించారు. విజ్ఞానయాత్రకు వెళ్ళిన విద్యార్థులకు విషయ పరిజ్ఞానం లభించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మందుబాబుల ఆగడాలతో ఇబ్బందులు

● రాజంపేటలో రద్దీగా ఉన్న ప్రాంతంలోనే వైన్స్,కల్లుదుకాణం



వైన్స్ పరిసరాలలో మార్కెట్ సాగుతున్న దృశ్యం

రాజంపేట,మార్చి 1(ఆంధ్రజ్యోతి):రాజంపేట మండల కేంద్రంలోని శివాయి పల్లికి వెళ్లేదారిలో ప్రధాన చౌరస్తాలోనే కల్లుడిపోతో పాటు వైన్స్ ఉండడంలో ప్రజలు ఆ రోడ్డుగుండా ప్రయాణించాలంటేనే నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా మందుబాబు ఆగడాలతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ పిల్లలు తిరిగే దారిలో మద్యం దుకాణాలు ఉండడంతో పాటు నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటుచేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కనే మార్కెట్ ప్రాంతం ఉండడం మత్తులో వాహనాలపై ప్రయాణిస్తున్నవారు ఏదైన బీభత్సం సృష్టిస్తురని భయంభయంగా ఆరోడ్డులో నడవాలంటే భయంకర పరిస్థితి నెలకొంది.నివాస ప్రాంతంలోనే మూత్ర విసర్జన చేయడంతో పాటు తాగిన బాటిళ్లను పగలగొట్టడం చేస్తున్నారని అడ్డుకుంటే ఇష్టరీతిన తిడుతున్నారని వాపోతున్నారు. శివాయిపల్లి, తలమడ్ల, జంగంపల్లి, పొందుర్తి గ్రామాలకు ఈ దారి గుండానే ప్రయాణం చేస్తుండగా వాహనదారులకు సైతం మందుబాబులు, కల్లుప్రియులు మత్తులో అడ్డుగా వస్తు హల్‌చల్ సృష్టిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.గతంలోనే వైన్స్ అక్కడి నుంచి మార్చాలని అధికారులకు గ్రామస్తులు విన్నవించిన అధికారులు నిమ్మకు నిరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు జనసంచారం లేని చోట మద్యం షాప్, కల్లుదుకాణం ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారికి సన్మానం



న్యాయాధికారిని సన్మానిస్తున్న కమ్మర్‌పల్లి కేబీఏ సభ్యులు

కమ్మర్‌పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి వాస్తవ్యులు ప్రస్తుతం ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గట్టు గంగాధర్‌ను కమ్మర్‌పల్లి బాల్‌బ్యాట్‌మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్వగామం కమ్మర్‌పల్లి వచ్చిన సందర్భంగా కేబీఏ సభ్యులు ఆహ్వానించి సన్మానించారు. ఈకార్యక్రమంలో కమ్మర్‌పల్లి బాల్ బ్యాట్ మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల బాలకిషన్, లుక్కగంగాధర్ ఆహ్మద్ హుసేన్, టీవీఎస్ ధరి, బోగ శ్యాం, చిలివేరి ప్రసాద్, శ్రీపాద రాజు, చింత తిరుపతి, నాగరాజు, చింత ప్రదీప్, ఆక్స్‌ఫడ్ శ్రీనివాస్, గంగాధర్, సుంకెట రమేష్, చింత పవన్, బద్దం మోహన్ రెడ్డి, ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రామారెడ్డి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం 14 ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ, నాగరాజు పంతులు, అభి పంతులు తదితరులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి పాటలతో ఆలయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, వైద్యులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్‌కు సన్మానం

జక్రాన్‌పల్లి, మార్చి1(ఆంధ్రజ్యోతి): నూతనంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ సమతను శనివారం మాజీఎంపీపీ మైదం గంగు రాజన్న కలిశారు. అనంతరం సమతను పుష్పగుచ్ఛం, శాలువతో మాజీఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

కమ్మర్‌పల్లి,మార్చి1(ఆంధ్రజ్యోతి):విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశించిన మెనూ ప్రకారం రుచి సూచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని నాగాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సంధ్య, హెచ్ఎం ఉపాధ్యాయులు ఉన్నారు.

పలు గ్రామాల పంచాయతీ రికార్డుల పరిశీలన

భీమ్‌గల్‌రూరల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోనుగొప్పుల, సికింద్రాపూర్ గ్రామాల పంచాయతీలను శనివారం ప్రత్యేక అధికారి, ఎంపీవో జావిద్‌అలీ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీకార్యదర్శులు శ్రీనివాస్, గణేష్, కారోబార్, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్

బోధన్‌రూరల్,మార్చి1(ఆంధ్రజ్యోతి): బోధన్‌మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ తెలిపారు. ప్రభుత్వం లేఅవుట్ల నందలి ప్లాట్లు, అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31, 2025లోగా క్రమబద్ధీకరించి డీడీ చెల్లించిన వారికి 20శాతం రాయితీ లభిస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులకు ఏమైనా సందేహలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోటగిరిలో ప్రాథమిక పాఠశాల తనిఖీ



మాలివాడలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

కోటగిరి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని మాలివాడ కాలనీ ప్రాథమిక పాటశాలను శనివారం ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో మద్యాహ్న భోజన స్టాక్ రిజిష్టర్‌లను, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానం సాయిలు, గంగరాజు తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి ఒకరి మృతి

ఎడపల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకంపేట గ్రామంలో జానకంపేట నవీపేట ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్టు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నవీపేట మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన తెడ్డు శ్రీకాంత్(23) అనే వ్యక్తి ట్రాక్టర్ మీదినుండి క్రింద పడడంతో ట్రాలీ చక్రాలు అతనిపై నుండి వెల్లడంతో అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ సిరివేని రవి తన ట్రాక్టర్‌పై వెలుతుండగా అటువైపు వస్తానని శ్రీకాంత్ లిఫ్టు అడగగా తన ట్రాక్టర్‌పై ఎక్కించుకున్నానని తెలిపాడన్నారు. మృతుడి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతన్నట్టు ఎస్సై తెలిపారు.

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, మార్చి1(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనంలోనే చెత్తను వేయాలి

ఆర్మూర్‌టౌన్, మార్చి1(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రతీ ఒక్కరు రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ వాహనానికి అందజేయా లని మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టార్ గజానంద్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ పర్యవరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ నర్సయ్య, మెప్మా ఆర్‌పీలు, మహిళలు పాల్గొన్నారు.

ఫటా..ఫట్...

దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

● ఎల్.రాజావెంకట్‌రెడ్డి, ఏసీపీ, నిజామాబాద్



దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకటరెడ్డి తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు కూడా దొంగతనాల నియంత్రణకు పోలీసు శాఖ ఆదేశాలను పాటించాలని కోరారు. 'ఆంధ్రజ్యోతి'తో ఏసీపీ మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి : డివిజన్ పరిధిలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఏసీపీ: దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలకు దొంగతనాల నివారణకు అవగాహన కల్పిస్తున్నాము

ఆంధ్రజ్యోతి : తాళం వేసిన ఇండ్లే టార్గెట్‌గా దొంగతనాలు జరుగడంలో ఎవరి వైఫల్యం ఉంది?

ఏసీపీ: తాళం వేసిన ఇండ్లనే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు.లక్షలు వెచ్చించి ఇండ్లు నిర్మిస్తున్న ప్రజలు నాణ్యమైన తాళాలు వినియోగించడం లేదు. దొంగతనాలకు పాల్పడే వారు ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు చెందిన వారుగా గుర్తిస్తున్నాము.

ఆంధ్రజ్యోతి : దొంగతనాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి ?

ఏసీపీ: ప్రజలు దొంగతనాల నివారణకు నాణ్యమైన సెంట్రలైజ్ లాక్‌సిస్టంను వినియోగించుకోవాలి. నాణ్యమైన తాళాలు వేయకపోవడంతోనే దుండగులు సులభంగా తాళాలను ధ్వంసం చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి : సీసీ కెమారాల అవసరం గురించి ప్రజలకు ఎటువంటి అవగాహన కల్పిస్తున్నారు ?

ఏసీపీ: ప్రతీఒక్కరు తమ ఇండ్లలో సీసీకెమారాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నాము. ఆధునిక సాంకేతిక పరికరాలను తమ సెల్‌ఫోన్‌లో అమర్చుకోవడం వల్ల దుండగులు ఇండ్లలోకి వచ్చిన వెంటనే తమ సెల్‌ఫోన్‌కు అలారం సిగ్నల్ వస్తుంది. దీంతో అప్రమత్తమైన సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించే అవకాశాలు ఉంటాయి.

ఆంధ్రజ్యోతి : దొంగతనాల నియంత్రణపై ప్రజలకు ఎటువంటి సూచనలు చేస్తారు?

ఏసీపీ: ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లే వారు తమ వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగదును లాకర్‌లో పెట్టుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల దుండగులకు ఎటువంటి విలువైన వస్తువులు లభించవు. తమ వస్తువులకు భద్రత ఉంటుంది. పైగా తమ ఇంటి చుట్టుపక్కల వారికి తాము దూర ప్రాంతాలకు వెళ్తున్న విషయం చెప్పడంతో పాటు వారిని తమ ఇంటివైపు కన్నేసి ఉంచాలని చెప్పి వెళ్లాలి.

ఆంధ్రజ్యోతి : శివారు కాలనీల్లో నిఘా పెంచుకోవాలంటే ఎటువంటి చర్యలు పాటించాలి ?

ఏసీపీ: శివారు ప్రాంతాల్లో నివాసం ఉండే వారు ఒక కాలనీగా ఏర్పడి రాత్రి వేళ నిఘా పెట్టడానికి గతంలో ఉండే గుర్ఖాలను నియమించుకోవాలి. గస్తీ దళాలను సైతం ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నియంత్రించే అవకాశాలు ఉంటాయి.

● (ఆంధ్రజ్యోతి, ఖిల్లా)

రామా.. నీ భూములకు

రక్షణ ఎవరు..!?

- దేవుని మాన్యం హారతి కర్పూరం
- పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు
- 45 ఎకరాల్లో అక్రమంగా సాగు చేసుకుంటున్న వైనం



శిథిలావస్థకు చేరుకున్న ఇందల్వాయి రామాలయం

డిచ్‌పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అది 187 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాచీన ఆలయం. అప్పట్లో ఒక వెలుగు వెలిగిన ఆలయం నేడు అందవిహీనంగా మారుతుంది. ఆ గుడి ఇందల్వాయి రామాలయం. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ రామాలయం భూములు డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం, కోరట్‌పల్లి, గ్రామాల శివారులో సుమారు 45 ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. కానీ దేవాలయ శాఖ ఈ భూములపై శ్రద్ధ చూపని కారణంగా దేవుని మా న్యం కబ్జా కోరల్లో చిక్కుకుంది. శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో ఆలయం కూలీ పోయే దశకు చేరుకుంది ఇప్పటికే కల్యాణ వేదిక, సత్రాలు, యజ్ఞశాల, మండపాలు, కూలీ పోయే దశకు చేరుకున్నాయి. గత 3ఏళ్ల క్రితం నాటి రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లు గ్రామసుల కోరిక మేరకు ఆలయం సందర్శించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ఇంత వరకు హామీ నేరవేర్చలేదు. ప్రభుత్వం సైతం మారిపోవడం ఆ విషయం కాస్తా మూలన పడింది. ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్య దోరనితో గ్రామస్థులు, భక్తులు, అసహనం వ్యక్తం చేస్తున్నారు. రామాలయానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను తమ పేర పట్టాలు చేసుకునేందుకు కబ్జా రాయుళ్లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. దీని కోసం ప్రజాప్రతినిధుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. రామాలయ భూములపై కోర్టులో న్యాయ పరిష్కారం కోసం దేవాదాయ శాఖ అధికారులు కేసులు వేశారు.



ఆలయంలో రాముని విగ్రహం

తిరిగి భూములను స్వాధీనం చేసుకుంటాం

● ప్రభాకర్ (తహసీల్దార్)

రామాలయానికి చెందిన భూముల్లో రైతులు కొందరు అక్రమంగా సాగు చేసుకుంటున్నారు. ఆలయానికి చెందిన భూముల్లో రైతుల కబ్జాలో ఉన్న విషయం ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. త్వరలోనే వాటిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోనుంది. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.



సుద్దులం, కోరట్‌పల్లి శివారులో ఆలయ భూముల్లో వరి సాగు చేస్తున్న దృశ్యం



నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన పర్యాటకులు (ఫైల్)



వరద గేట్లను తిలకిస్తున్న పర్యాటకులు (ఫైల్)



నిజాంసాగర్ ప్రాజెక్టు

ఫోకస్

కళావిహీనం.. నిజాంసాగర్ పర్యాటకం!

- గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించినా కానరాని పర్యాటకం
- ఏకో పర్యాటకం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేనా..!?
- అధికారులు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నా కార్యరూపం దాల్చని ఏకో టూరిజం ఏర్పాటు
- పట్టింపు లేని పాలకులు, అధికారులు

నిజాంసాగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ఏకో టూరిజం ఏర్పాటు కలగా మిగిలిపోయింది. పాలకులు, అధికారులు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆనాడు నైజాం నవాబులు నిజాంసాగర్ ప్రాజెక్టును నిర్మాణం చేసి జాతికి అంకితం చేశారు. అప్పట్లో ప్రాచీన కట్టడాలు కనువిందు చేసే పార్కులు కూడా నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతాల్లో ఉండేవి. ప్రభుత్వాలు, పాలకులు మారిన ప్పటికీ నైజాం నవాబుల పర్యాటకం కళావిహీనంగా మారిపోయింది. ఎన్నికలు వచ్చాయంటే ప్రజాప్రతినిధులకు నిజాంసాగర్ పర్యాటకం గుర్తుకు వస్తుందే తప్ప ఎన్నికలయ్యాక నిజాంసాగర్ పర్యాటక కేంద్ర ఏర్పాటు మాటనే మరిచిపోతారు. సమైక్య ఆంధ్ర నుంచి తెలంగాణ విడిపోయి తెలంగాణ రాష్ట్రం అవతరించినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజాంసాగర్ ప్రాజెక్టుపై మక్కువ చూపింది కానీ లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన ఫలితం శూన్యం. 2021 లో అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిజాంసాగర్ పర్యాటక స్థలాలతో పాటు ప్రాచీన కట్టడాలను మరమ్మతులు చేసి నైజాం నవాబుల కలలను సాకారం చేస్తామన్న అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఆశలు నిరాశయ్యాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో నిజాంసాగర్ పర్యాటకం ఏర్పాటు నోచుకోలేకపోయింది. నిజాంసాగర్ ప్రా జెక్టుపైన దాదాపు నైజాం నవాబులు పర్యాటకులకు ఆహ్లాదకరంగా గార్డెన్లు, అతిథి గృహాలు, నీళ్ల విరజిమ్మే ఫౌంటేయిన్‌లు, గార్డెన్ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. కానీ కాలక్రమేనా నిర్వాణ కొరవడి అవి కళ విహీనంగా మారాయి. నైజాం నవాబులు నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేసి వంద సంవత్సరాలు పూర్తయిన విషయం తెలిసిందే. వంద వసంతాలు పూర్తిచేసిన నిజాం సాగర్‌కు నిరాశగానే మిగిలిపోయింది. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం వివిపి అతిథి గృహం గోల్ బంగ్లా గుల్గస్తి బంగ్లా మరమతులతో పాటు గుల్గాస్తి బంగ్లా ఆవరణలో పర్యాటకుల అవసరాల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించారే తప్ప కనీస సౌకర్యాలు అప్పట్లో ఏర్పాటు చేయలేకపోయారు. గుల్గస్తి ఆవరణలో ఉన్న ఉన్న పర్యాటకం స్థలాలు చూపులకు నిరాశగానే మిగిలిస్తున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించే పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేక అనేక పాట్లు పడుతూనే ఉన్నారు. 2021లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యటించి నాగమడుగు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసేందుకు అప్పట్లో అధి కార యంత్రాంగం పర్యటన ఖరారు చేసినప్పటికీ నిజాంసాగర్ అందాలను కనువిందు చేసే విధంగా మరమ్మతులు చేశారు. కానీ అవి మూణ్నాళ్లకే కనుమరుగైపోయాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి 14 నెలలు గడిచింది. తెలంగాణ జిల్లాల్లోనే వెనుకబడ్డ నియోజకవర్గమైన జుక్కల్ కావడంతో ఈ నియోజకవర్గంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు ఉండడం దురదృష్టకరం అధికారంలోనికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిజాంసాగర్ ప్రాజెక్టుతో పాటు కౌలాస్ కోటలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దానని హామీలు ఇస్తూనే ఉన్నారు. కానీ నిజాంసాగర్ ప్రాజెక్టు ఏకో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సర్వే నెంబర్ 121లో 12 ఎకరాల 20 గుంటల భూమిని సేకరించి ఏకో టూరిజం అధికారులు స్థలాన్ని కైవసం చేసుకున్నారు. కానీ ఇప్పటికీ ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటుకు అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్త మవుతూనే ఉన్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు వీఐపీ అతిథి గృహం ఆవరణలో ఉన్న గార్డెన్ కూడా కనుమరుగైపోయింది. విందు చేసే పచ్చని చెట్లు నేలరాలిపోయాయి. వాటి స్థానంలో కొత్తవి నాటి పూర్వ వైభోగం తీసుకురావాల్సిన ఆలోచన ప్రజాప్రతినిధులకు అధికారులకు లేకపోవడం విశేషం. ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటు, గోల్ బంగ్లా సమీపంలో ఎంపిక చేసిన స్థలాన్ని గత ఏడాది డిసెంబర్ 13న రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి కూడా స్థలాన్ని పరిశీలించారు. కానీ రెండు నెలలు గడుస్తున్నా ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటు ఊసే లేకపోవడం గమనార్హం.. ప్రభుత్వాలు, పాలకులు మా రుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు, ప్రాచీన కట్టడాలు. గార్డెన్లపై సవతి ప్రేమ అవలంబిస్తుందని ఆరోపణలు వినవస్తూ ఉన్నా పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని పర్యాటకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో ఉన్న ప్రాచీన కట్టడాలను, గార్డెన్లను మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా ఏర్పాటు చేయనున్న ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటు పనుల ను కార్యరూపం దాల్చే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.



పర్యాటకులు అల్పాహారం చేసే స్థలం



గుల్గస్తి అతిథి గృహం ఇదే

నీళ్లు విరజిమ్మే ఫౌంటేయిన్లు





గోల్ బంగ్లా



గుల్గస్తి ప్రాంతంలో ఉన్న భారీ వృక్షాలు



నైజాం నాటి గార్డెన్ ఇదే

చెక్‌డ్యాంల నిర్మాణాలతో పెరిగిన భూగర్భ జలాలు

- ఆనందం వ్యక్తం చేస్తున్న వేల్పూర్ పరిసర ప్రాంత రైతులు



పచ్చలనడ్కుడ వద్ద పెద్దవాగులో నిర్మించిన చెక్‌డ్యాం

ఆంధ్రజ్యోతి పరిశీలన



జాన్కంపేట్ బీరప్ప ఆలయం వద్ద పెద్దవాగులో నిర్మించిన చెక్‌డ్యాం

వేల్పూర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టుకొని వినియోగంలోకి తేవాలని ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో పెద్ద వాగు, కప్పల వాగులో నీటి నిల్వ ఉండేటట్టు చర్యలు తీసుకుంది. గత నాలుగు నుంచి ఆరేళ్ల క్రితం మండలంలోని పచ్చల నడ్కుడ, జాన్కంపేట్ గ్రామాల మధ్య పెద్దవాగులో రెండు, వేల్పూర్, మోతె గ్రామాల మధ్య పెద్దవాగులో మూడు, వెంకటాపూర్ గ్రామం వద్ద ఒకటి, కుకునూర్ గ్రామ సమీపంలో పెద్దవాగులో ఒకటి చొప్పున భారీ చెక్ డ్యాంలు నిర్మించారు. కప్పలవాగులో మోతె వద్ద ఒకటి, అక్లూర్ గ్రామ సమీపంలో ఒకటి చెక్‌డ్యాంలు నిర్మించారు. ఈ పది చెక్‌డ్యాంల నిర్మాణానికి గాను సుమారు రూ.50కోట్ల వరకు నిధులు ఖర్చు చేశారు. ఐదేళ్ల క్రితమే మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు హరీష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి చెక్‌డ్యాంలను ప్రారంభించారు. ఈ చెక్‌డ్యాంల నిర్మా ణాల వల్ల పెద్దవాగు, కప్పాలవాగు.ల్లో అడుగున సుమారు కిలోమీటరు న్నర వరకు నీరు నిల్వ ఉంటుంది. ఈ నీరు చెక్‌డ్యాంల్లో ఇరువైపుల రెండు కిలో మీటర్ల దూరం వరకు భూ గర్భజలాలు వృద్ధి చెందుతున్నాయని, ఈ ప్రాంతాల రైతులు అంటున్నారు. దీంతో చెక్‌డ్యాం పరిసర ప్రాంతాల్లోని రైతులు బోర్ల ద్వారా వ్యవసాయ పంటలు పండించుకోవడానికి ఉపయోగ పడుతున్నాయి. గతంలో ఎత్తిపోయిన బోరు బావుల నుంచి సమృద్ధిగా నీరు వస్తుందని రైతులు ఆనంద పడుతున్నారు. వాగులో చెక్‌డ్యాంల వద్ద కొన్ని మీటర్ల లోతు నుంచి సిమెంట్ భారీ బెడ్ నిర్మించడం వల్ల అడుగున ఉన్న నీరు ఈ చెక్‌డ్యాం దాటి వెళ్లదు. దీంతో కిలోమీటరు నుంచి రెండు కిలో మీటర్ల అడుగున నీరు నిల్వ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కప్పాలవాగుల్లో రెండు, పెద్ద వాగులో ఏడు చెక్‌డ్యాంల నిర్మాణాలు పూర్తి చేయగా ప్రస్తుతం వేల్పూర్, పచ్చల నడ్కుడ గ్రామాల మధ్య చెక్‌డ్యాం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. చెక్‌డ్యాం ముందు బాగంలోనే ఐదు మీటర్ల ప్లాట్ ఫాం నిర్మించారు. వర్షాకాలంలో చెక్‌డ్యాంలపై పై నుంచి వాగు పొంగి ప్రవహిస్తుంది. ఆ నీటి ప్రవాహనికి ప్లాట్‌ఫాం కొట్టుకుపోకుండా ఉండేందుకు ముం దు జాగ్రత్తగా ప్లాట్‌ఫారంను అనుకొని పెద్దబండ రాళ్లను ఏర్పాటు చేశారు. అంతేగాకుండా చెక్ డ్యాంకు ఇరువైపుల మట్టికట్టను నిర్మించి దాన్ని రోలర్‌తో గట్టిపరి చారు. కాగా నిర్మించిన రెండేళ్ల లోపే ఒకటి రెండు చెక్‌డ్యాంలకు ఇరువైపుల మట్టికట్ట వర్షం ప్రవాహనికి తెగిపోవడంతో కొందరు రైతులకు చెందిన విలువైన పంట భూములను కోల్పోయారు. తిరిగి తెగిపోయిన మట్టికట్టలను పునరుద్ధరించారు. చెక్‌డ్యాంలను అనుకొని మట్టికట్ట లోపల, బయట కొంత దూరం వరకు రాయి కటకం చేశారు. ఏది ఏమైనప్పటికీ చెక్ డ్యాంల నిర్మాణాల వల్ల రెండు కిలో మీటర్ల దూరం వరకు భూగర్భ జలాలు పెంపొంది బోరు బావుల నుంచి పుష్కలంగా సాగునీరు అందడంతో వాగు చెక్ డ్యాంల పరివాహక ప్రాంత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



వేల్పూర్, మోతె గ్రామాల మధ్య నిర్మించిన చెక్‌డ్యాం

చెక్‌డ్యాం నిర్మాణం వల్ల బోరు ద్వారా సాగునీరు అందుతుంది

● కొలిప్యాక శోభన్‌రెడ్డి, రైతు, జాన్కంపేట్



పెద్దవాగులో చెక్‌డ్యాం నిర్మించడం వల్ల బోరుబావుల ద్వారా వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందుతుంది. గతంలో ఎత్తిపోయిన బోర్ల నుంచి సైతం ప్రస్తుతం నీళ్లు వస్తున్నాయి. సాగునీటి కోసం అప్పట్లో చాలా బోర్లు వేసిన నీరు పడకపోవడం వల్ల ఇటు పంట, అటు డబ్బులు నష్టపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం చెక్‌డ్యాం నిర్మాణంతో సాగునీరు అందడం తమ రైతులందరూ సంతోషంగా ఉన్నారు.

భూగర్భ జలాలు పెరిగాయి

● నోముల గంగారెడ్డి, రైతు, పచ్చలనడ్కుడ



వాగులో నిర్మించిన చెక్‌డ్యాంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో వ్యవసాయ సాగుకు డోకా లేదు. గతంలో సాగునీటి కోసం పడ్డ కష్టాలు అంత ఇంత కాదు. ప్రస్తుతం చెక్‌డ్యాం నిర్మాణం వల్ల బోర్ల నుంచి నీళ్లు రావడం, పంటలు సాగు చేసుకోవడం ఆనందంగా ఉంది.



కలశాలు ఊరేగిస్తున్న గ్రామస్థులు

ముగిసిన అఖండ హరినామ సప్తాహ

పెద్దకొడప్‌గల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తాహ శనివారంతో ముగిసింది. సప్తాహ ముగింపు సందర్భంగా ప్రతీ ఇంటి నుంచి మహిళలు కలశం, నిండు బిందెలతో హాజరై, హనుమాన్ ఆలయం నుంచి గ్రామంలో కలశాల ఊరేగింపు నిర్వహించారు. గాథ పుస్తకాలతో పాటు, తులసీ కోట, నిండు బిందెలతో గ్రామంలో వార్కారీ భక్తులు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భజన, కీర్తన, తబలా, సంగీత వాయిద్య కారులకు సత్కరించారు.

చివరి ఆయకట్టుకు నీరందిస్తాం

● పంటలు ఎండకుండా రైతులను కాపాడుకుంటాం : బోధన్ ఎమ్మెల్యే



సాలూర క్యాంప్‌లో సాగునీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బోధన్‌రూరల్,మార్చి1(ఆంధ్రజ్యోతి): చివరి ఆయకట్టుకు సాగు నీరందిస్తామని, పంటలు ఎండకుండా రైతులను కాపాడుకుంటామని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం బోధన్ మండలంలోని సాలూర క్యాంప్ డీ28 కెనాల్‌తో పాటు సాగునీరు అందించే పలు గ్రామాల కాలువలను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సమస్య ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, బాధ్యులుగా వారినే పరిగణిస్తామన్నారు. సంబంధిత అధికారులు సాగునీటి సరఫరాను సక్రమంగా పర్యవేక్షించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరు అందించే బాధ్యత సాగునీటి పారుదల శాఖ అధికారులపై ఉందన్నారు, చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా నిరంతరం పర్యవేక్షణ జరుపాలని, ఎగువ ప్రాంతాల్లో నీటి చౌర్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో సాగు, తాగునీటి సమస్య కలగకుండా సంబంధిత అధికారులు పకడ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, టీపీసీసీ డేలిగెట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, అల్లెరమేష్, నరేందర్‌రెడ్డి,సంజీవ్‌రెడ్డిరైతులుపాల్గొన్నారు.

ఎడపల్లి: నిజాంసాగర్ చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన డీ46 కెనాల్‌ను పెగడాపల్లి నుంచి సాటాపూర్ గేట్ వరకు పరిశీలించా రు. అనంతరం ఆయన ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ సాగునీరు వృధా కాకుండా, పంట పొలాలకు వెళ్లే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాటాపూర్ గేట్ వద్దకు వచ్చిన ఇరిగేషన్ ఈఈ బలరాంతో ఎమ్మెల్యే మాట్లాడి రైతుల పంట పొలా లు ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చర్య లు తీసుకోవాలని, అలీ సాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం పెంచేలా చూడాలన్నారు. రైతులు వేసిన వరిపంట పొట్ట దశలో ఉందని ఈ సమయంలో నీరు అధికంగా అవసరం ఉంటుందని ఈ దశలో సాగునీరు అందకపోతే రైతు నష్టపోతాడనిడి46 చివరిఆయకట్టు వరకు నీరందేలాచూడాలన్నారు.

● 4వతేదీన సాగునీటిని విడుదల చేస్తాం:ఈఈ బలరాం

ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈ బలరాం మాట్లాడుతూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచనల మేరకు ఈ నెల 4వ తేదీన డీ46 కెనాల్ ద్వారా సాగునీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. డీ46 కెనాల్ క్రింద 12వేల ఎకరాల ఆయకట్టు ఉందని అందులో చివరి ఆయకట్టు వరకు నీరు అందక పోవడంతో ఎమ్మెల్యే సూచనల మేరకు అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 53వేల ఎకరాల సాగు భూమిని సరిచూస్తూ డీ46 కెనాల్ ద్వారా సాగునీటిని అందించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రందాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు గడుగు గంగాధర్, రైతులు బంజ కామప్ప, రవీంధర్ రెడ్డి, రైతులు, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

నగరంలో ఘరానా దొంగ అరెస్టు

● సీసీ కెమెరాల ఆధారంగా దొంగ పట్టివేత ● బంగారం, నగదు స్వాధీనం ● వివరాలను వెల్లడించిన ఏసీపీ



వివరాలు వెల్లడిస్తున్న నిజామాబాద్ ఏసీపీ

ఖిల్లా,మార్చి 1(ఆంధ్రజ్యోతి):డివిజన్ పరిధిలోని రూరల్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఒకే రోజు మూడు చోట్ల దొంగతనాలకు పాల్పడి భారీ ఎత్తున నగదు, బంగారు ఆభహరణాలు అపహరించిన ఘరాన దొంగను సీసీ కెమారాల ఆధారంగా నార్త్, సౌత్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి ఆయన వద్ద నుంచి నగదు, బంగారు ఆభహరణాలు స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ ఏసిపి ఎల్.రాజవెంకట్‌రెడ్డి తెలిపారు. వివరాలను ఆయన చాంబర్‌లో శనివారం విలేకరులకు వెల్లడించారు.హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్‌తో పాటు నిజామాబాద్ జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధుల్లో సుమారు 85కు పైగా దొంగతనాలు చేసిన సయ్యద్ హమీద్‌ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. హమీద్ గత 15ఏళ్లుగా తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకుంటూ క్షణాల్లో తాళం ధ్వంసం చేసి తాళంను తన వద్దనే ఉంచుకుని దొంగతనాలకు పాల్పడేవాడన్నారు. హమీద్ ఉదయం 6గంటల ప్రాంతంలో హైదరాబాద్ నుంచి తన ద్విచక్రవాహనంపై ఒంటరిగా వచ్చి దొంగతనాలు చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. దొంగతనాలే ధ్యేయంగా వరంగల్‌కు చెందిన హమీద్ తన మఖాంను హైదరాబాద్‌కు మారి దొంగతనాలు చేయడం ప్రారంభించాడన్నారు. ఈ క్రమంలోనే శివారాత్రి రోజు ఉదయం 6గంటలకు హైదరాబాద్ నుంచి స్కూటీపై బయలుదేరి 10గంటల నుంచి 1గంట వరకు ఏకశిలానగర్(ముబారక్‌నగర్), ఆర్టీసీ కాలనీ, గంగాస్థాన్ ఫేస్-3 ప్రాంతాల్లో దొంగతనాలు చేశాడన్నారు. ఈ దొంగతనాల్లో దుగ్గిబలరాంరెడ్డి ఇంట్లో 26తులాల8గ్రాముల బంగారం,500గ్రాముల వెండి, రూ.2.68,000నగదు,వి.రవి ఇంట్లో 22గ్రాముల బంగారం, 12తులాల వెండి,రూ.35వేల నగదు,గరిపల్లి సాయితేజ ఇంటిలో రూ.60,000ల నగదును అపహరించాడన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు కేసును చాకచక్యంగా ఛేధించారన్నారు. ఇందులో నార్త్ రూరల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మాక్లూర్ ఎస్‌ఐ రాజశేఖర్, మాక్లూర్ పోలీసు స్టేషన్ కానిస్టేబుళ్ల ప్రతిభ ఉందన్నారు. దుండగుడిని పట్టుకోవడంలో సుమారు 30,40సీసీ కెమారాలను పరిశీలించారన్నారు. చివరకు దుండగుడిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కంఠేశ్వర్ బైపాస్ వద్ద రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా స్కూటీపై వెళ్తున్న హమీద్‌ను ఆపి ఆయనను తనిఖీ చేయగా ఆయన వద్ద బంగారం, నగదు, సుత్తే, స్క్రూడ్రైవర్ లభించాయన్నారు. హమీద్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరం అంగీకరించడంతో ఆయన వద్ద నుంచి 182గ్రాముల బంగారం, 500గ్రాముల వెండి, రూ.3లక్షల 20వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. హమీద్ గతంలో ఎన్నో దొంగతనాల్లో జైలుకు వెళ్లి వచ్చాడని, వచ్చి రాగానే తిరిగి దొంగతనాలు చేస్తాడన్నారు. తరుచు దొంగతనాలు చేసి పట్టుబడడంతో ఆయనపై 2018లో నాచారం పోలీసు స్టేషన్‌లో పీడీయాక్ట్ సైతం నమోదయిందన్నారు. ఈ కేసును చాకచక్యంగా మూడు రోజుల్లోనే ఛేదించిన నార్త్ రూరల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సౌత్‌రూరల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, రూరల్ ఎస్‌ఐ ఎండి.ఆరీఫ్, మాక్లూర్ ఎస్‌ఐ రాజశేఖర్,కానిస్టేబుళ్లను ఆయన అభినందించారు.

● సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి

దొంగతనాలను నియంత్రించడానికి ప్రజలు తమ తమ ఇండ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాలని ఏసిపి.తెలిపారు. సెంట్రల్ లాకింగ్ సిస్టంతో పాటు సీసీ కెమారాలను సైతం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీని వల్ల దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.

ఘనంగా పాఠశాల ది స్కూల్ వార్షికోత్సవం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

నిజామాబాద్‌అర్బన్, మార్చి1(ఆంధ్రజ్యోతి): నగరంలోని వినాయక్ నగర్‌లోగల పాఠశాల ది స్కూల్ వార్షికోత్సవం పరిమళోత్సవం పేరుతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌లు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. చిట్టిపొట్టి చిన్నారులు తమ బుజ్జి బుజ్జి నడకలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి ఉత్తమ పౌరులు అని భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులను క్రమ శిక్షణతో పాటు దేశభక్తిని పెంపొందిస్తూ, తల్లిదండ్రులను గౌరవిస్తూ పెంచాలన్నా రు. గురు వుల వల్లే విద్యార్థులు భవిష్య త్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతా రని అన్నారు. విద్యార్థు లంతా చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి జయసింహాగౌడ్, జిల్లాట్రస్మా అధ్యక్షుడు నిత్యానందం, మోహన్, నరసింహారావు, పాఠ శాల స్కూల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ మధు మిత, ప్రిన్సిపల్ సుజాత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాచన్‌పల్లి విద్యార్థికి రాష్ట్రస్థాయి పురస్కారం

భీమ్‌గల్‌రూరల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో అన్ని పాఠశాలల విద్యార్థులకు సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో భీమ్‌గల్ మండలం బాచన్‌పల్లి ప్రాథమిక పాఠవాలలో ఏడోతరగతి చదువుతున్న రావుట్ల లిఖిత్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం దక్కిందని పాఠశాల హెచ్‌ఎం బాలగంగాధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో విద్యార్థులు 143కథలు రాయగా అందులో లిఖిత్ రాసిన అంతరిక్షం అనే కథను ఉత్తమ కథగా ఎంపిక చేశారని అన్నారు.

పంచాయతీరాజ్ డీఈగా కిషన్

ముప్కాల్,మార్చి1(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ సబ్‌డివిజ్ డీఈగా కిషన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.కిషన్‌కు బాల్కొండలో అదనపు బాధ్యతలు చేపట్టారు.

ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి



హోమం చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లోగల రామకృష్ణవిద్యానికేతన్‌లో జరిగినజయంతి ఉత్సవంలో రామకృష్ణకు ప్రత్యేక పూజలు చేశారు. పూజలో భాగంగా అభిషేకం, విష్ణుసహస్ర పా రాయణం, రామకృష్ణ బోధామృతం, హోమం నిర్వహించారు. విద్యార్థులు రామకృష్ణ జీవితంపై చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రామకృష్ణ కుటీర నిర్వాహకులు ఎస్‌ఎన్‌చారి మాట్లాడుతూ పరమహంస నడిచిన బాటలో అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసచార్య,డైరెక్టర్‌మధుసూదనచార్య, ప్రిన్సిపల్ శశిరేఖ, మాధురి, స్వప్న, ప్రియ,సంధ్య, రమేష్,సాదిక్,రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

● రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రామకృష్ణ జయంతి

రామకృష్ణ జయంతిని పురస్కరించుకొని నగరంలోని గంగాస్థాన్ ఫేస్-2లో గల వివేకానంద ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామకృష్ణ పరమహంస, శారదామాత,వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసిపూజలు చేశా రు. ఈ సందర్భంగా నీతాబెన్ సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస జీవితం సేవాదృక్పధంతో నడిచిందని అన్నారు. అనం తరం నీతాబెన్ సుంధరఖాండ పారాయణం నిర్వహించగా సేవాసమితి సభ్యులు విష్ణుసహస్ర నామ పారాయణం,భక్తిపాటలు ఆలపించారు. ఈకార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు యోగారాంచందర్, ప్రకాశ్‌గౌడ్,సభ్యులుగోపాల్, నారాయణ, నాగేశ్వర్‌రావు, గంగాప్రసాద్, జాదవ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

సుభాష్‌నగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి భూలోకం విజయ్‌కాంత్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో శుక్రవారం ఉదయం ఈ ఎంపికలను నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 7 నుంచి 9 వరకు హైదరాబాద్ జిల్లాలో జరుగనున్న 9వ రాష్ట్రస్థాయి మౌంటేన్ బైక్ సైక్లింగ్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ పోటీలు వివిధ విభాగాలలో జరిగాయి. అండర్-14 బాలికల విభాగంలో రితిక, లాస్య, నయానా, ప్రజ్ఞానేత్ర, బాలుర విభాగంలో రషీద్, అనీల్‌చారి, ప్రణయ్, అండర్-16 బాలికల విభాగంలో మేఘన, అనీ, రిషిత, హర్షిత, శ్రావ్య, బాలుర విభాగంలో కార్తికేయ, విజయ్‌రాజ్, షేక్ మోబీన్, ఆఫన్, వెంకటేశ్, మహిళల విభాగంలో శిల్పా చౌహాన్, జ్యోతి, పురుషుల విభాగంలో రోహిత్,రిషేంద్ర, సాయితేజ, మురళీధర్‌రావులు ఎంపికైనట్లు తెలిపారు.ఈఎంపిక కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్ సుభేదార్, సూర్యప్రకాష్, గడ్డం రవి, దుర్గా, మల్లేష్, శ్రీధర్‌రావు, నరేష్ పాల్గొన్నారు. ఈ జట్లకు కోచ్‌గా నరేష్, మేనేజర్‌గా గడ్డం రవిలు వ్యవహరిస్తున్నట్లు కార్యదర్శి భూలోకం విజయ్‌కాంత్‌రావు తెలిపారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

ధర్పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ఏజెన్సీలు రాజీపడొద్దని తహసీల్దార్ మాలతి సూచించారు. శనివారం మండలంలోని మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారా? లేదా? అన్నది నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కుల్లిన కూరగాయలు, ముక్కిన బియ్యాన్ని భోజనంలో అందిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి సెంటర్లు, వసతిగృహాల్లో మధ్యాహ్న భోజనాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఘనంగా ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవం



నవీపేటలో ఎంఐఎం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖిల్లా,మార్చి 1(ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ చౌరస్తాలో ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ వేడుకలను జిల్లా అధ్యక్షుడు ఫయాజ్‌ఉద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీ ఉనికిని చాటుకుని దేశమంతటా విస్తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగురవేయనున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. అందు కోసం ఇప్పటి నుంచే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్లు మహ్మద్ ఇద్రిస్ ఖాన్, మీర్ మజాజ్‌అలీ,నగర అధ్యక్షుడు షకీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ షహబాజ్, ఎంఐఎం నేతలు రియాజ్‌అహ్మద్,జకిఉద్దీన్, ముఖీం, మునవర్‌అలీ, సోహేల్‌చావుస్, అమర్‌ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధికి తమ పార్టీ కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం మండల అధ్యక్షులు అబ్దుల్ ఖదర్, పట్టణ అధ్యక్షులు అర్షద్ ఖురేషి, అబ్దుల్ రహీమ్, అర్షద్ హుస్సేన్, అమ్జద్ ఖాన్, ఎస్‌కే ఖాదర్ పాషా, అస్గర్ అలీ, జబేర్ తదితరులు పాల్గొన్నారు.

టీయూ మైనార్టీ సెల్ డైరెక్టర్‌గా అబ్దుల్‌ఖవి నియామకం

డిచ్‌పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ మైనార్టీ సెల్ డైరెక్టర్‌గా డా.మహమ్మద్ అబ్దుల్‌ఖవిని నియమిస్తున్న వీసీయాదగిరిరావు నియామక ఉత్తర్వులు అందజేశారు.దీంతో శనివారం ఖవికు రిజిస్ట్రార్ యాదగిరి నియామక పత్రం అందజేశారు. డా.అబ్దుల్ ఖవి ఇది వరకు దశాబ్ద కాలంగా ఉర్దూ విభాగంలో సేవలు అందిస్తున్నారు. గతంలో ఆయన డిపార్టుమెంట్ హెడ్, పీఆర్వో డైరెక్టర్, గేమ్స్ డైరెక్టర్, చీఫ్‌వార్డెన్, అడిషనల్ కంట్రోలర్‌గా పలుపదవులు నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అబ్దుల్‌ఖవిని నియామకంతో ఆయనను వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు అభినందలు తెలిపారు.

సివిల్ సప్లై డీఎంను కలిసిన రేషన్ డీలర్లు

నిజామాబాద్ అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):పౌరసరఫరాల సంస్థ డీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌రెడ్డిని శనివారం జిల్లా రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్, గౌరవ అధ్యక్షుడు పొల్కం గంగాకిషన్, ప్రధాన కార్యదర్శి పార్థసారధి, నగర కార్యదర్శి ప్రవీణ్, కిరణ్, రాజమల్లు, రవి, రమేష్, తదితరులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

టీచర్లు సమాజానికి హృదయం వంటి వారు

నిజామాబాద్ అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, గురువు గూగుల్ కంటే గొప్పవాడని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు తిరునగరి శ్రీహరి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇందూరు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం డైట్ కళాశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయ సాధికారత - ఉపాధ్యాయుడు మార్గనిర్దేశకుడు అనే అంశంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ బోధనలోని మెలకువలను, ఉపాధ్యాయులకు ఉండాల్సిన లక్షణాలు విద్యార్థులపై బోధన ప్రభావం అనే అంశాలను తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడికి అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ జీవితం ప్రేరణ దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ విజయానంద్, చింతల గంగాదాస్, రాజేందర్ పాల్గొన్నారు.

సైన్స్ పోటీలో సిర్పూర్ విద్యార్థికి బహుమతి

మోపాల్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిసైన్స్ కథలపోటీలో మోపాల్ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని అక్షయవిజేతగా నిలిచింది. సైన్స్ ఫిక్షన్ పోటీలో విజేతగా నిలిచిన అక్షయను ప్రధానోపాధ్యా యులు సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. హైదరా బాద్ బాల సాహితీ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని పాఠశాల నుంచి15మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు.దేశవ్యాప్తంగా 143మంది తెలుగు విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థికి బహుమతిరావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, శ్యామల, మోహన్, వందన, గాయత్రీ, అక్బర్‌పాషా, శ్రీనివాస్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ రాంరెడ్డి దూరవిద్య కేంద్రం ద్వారా ప్రవేశాలు

నిజామాబాద్‌అర్బన్, మార్చి1(ఆంధ్రజ్యోతి):ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రొఫెసర్ జి.రాంరెడ్డి దూరవిద్య కేంద్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులలో ప్రవేశాల కోసం రెండవ దఫా అవకాశం కల్పించిందని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మో హన్‌రెడ్డి తెలిపారు. ఇట్టి ప్రవేశాల కోసం ఆసక్తిగల అభ్యర్థులు ఓయూసీడీ ఈ.సెట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని పూర్తి వివరాలకు అధ్యయన కేంద్ర సమన్వయకర్త సి.రాము 9912670252 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

వారాహి అమ్మవారి ఆలయానికి శారదా పీఠం అనుమతి

నిజామాబాద్ కల్చరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):నగరంలోని అమ్మ వెంచర్‌లో నూతనంగా నిర్మించనున్న వారాహీ అమ్మవారి ఆలయానికి శారదా పీఠం అనుమతి లభించింది. శనివారం ఆలయ నిర్మాణ దాత మంచాల జ్ఞానేందర్ శారదా పీఠం స్వామి విధుశేఖర భారతి అనుమతిని అందుకున్నారు. ఆలయ నిర్మాణంలో అమ్మవారి అనుగ్రహంతో సంపూర్ణంగా ఎలాంటి ఆటంకం లేకుండా నిర్మాణం జరగాలని స్వామీజీ అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరశర్మ, పశుపతిశర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

సిరికొండ, మార్చి 1(ఆంధ్రజ్యోతి) విద్యార్థుల్లో మానవ వనరుల అభివృద్ధి మరియు నైపుణ్యాల పెంపుదల కొరకు ప్రభుత్వం ట్యాబ్‌లను అందజేసినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్స్‌పాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి తెలిపారు. పీఎంశ్రీ స్కూల్ స్కీమ్‌లో భాగంగా ప్రభుత్వం ఐదు లక్షల విలువ చేసే గెలాక్సీ ఏ7 లైట్ ట్యాబ్‌లను తెలంగాణ పాఠశాల విద్యా శాఖ అందజేసినట్లు ఆయన తెలి పారు.ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ ఈ ట్యాబ్‌ల ద్వారా సమా చార మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ ద్వారా వివిధ రకాల సమాచా రాలను నిర్వహించడానికి , ప్రసారం చేయడానికి ఉపయోగపడుతుంద న్నా రు

దమ్మన్నపేటలో విగ్రహ ప్రతిష్ఠాపన

ధర్పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతా, లక్ష్మణ, హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 28 నుంచి ప్రారంభమైన ఉత్సవాలు రేపటితో ముగియనున్నాయి. నూతన ఆలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖ నుంచి రూ.40లక్షలు మంజూరు అయ్యాయి. దీనికి గాను గ్రామస్తులు రూ.10లక్షలు ఎండోమెంట్‌కు సమకూర్చారు.గ్రామస్తులు మరో రూ.50లక్షలతో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. శనివారం ఉదయం స్థాపిత దేవతల మూలమంత్ర వాహనాలు, నవగ్రహహోమం, విష్ణుసహస్రనామ హోమం, ధాన్యఫలపుష్ప శయాదివాసం, హారతి, తీర్థప్రసాదాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ముగింపు రోజు ఉదయం 5గంటలకు యంత్ర ప్రతిష్ఠాప, విగ్రహ ప్రతిష్ఠాపన సీతారాముల కళ్యాణం, ఆశీర్వచనం, శాంతిమంత్రములు, అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీరామాంజనేయ స్వామి ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మండలం నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులై అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

రైల్వే స్టేషన్‌లో వసతులు మెరుగు పరుస్తాం



సమస్యలపై చర్చిస్తున్న రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్

ఖిల్లా,మార్చి 1(ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం వసతులు మెరుగు పర్చుతామని రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎన్.రమేష్ అన్నారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అమృత్‌భారత్ స్కీమ్‌ను ఆయన శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు. సరుకుల ఎగుమతుల గురించి కంటైనర్ డీపో అవసరాన్ని వివరించగా వెంటనే డీపోని మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ గూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులతో పలు సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వర్‌రావ్, పసుపు వ్యాపారులు రమేష్‌గుప్త, కమల్‌ఇనాని, ఆకులసందీప్‌లు ఉన్నారు.

వేంకటేశ్వర స్వామి వారికి అభిషేకార్చనలు



ధర్మారం (బి) శ్రీవారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు


డిచ్‌పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):ధర్మారం(బి) వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు పూరోహితులు రాహుల్ త్రిపాటి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఉదయం అభిషేక అర్చన పూజ చేయగా వేంకటేశ్వర స్వామికి రావుల శ్రీనివా సరావు దంపతులు నూతన పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.150	రూ.220	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	: రూ.160	రూ.230	రూ. 250



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.88000	రూ.81200	రూ.990

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : చావా (హిందీ) (10.15)
: శబ్దం (1.35)
: సంక్రాంతికి వస్తున్నాం (4.40)
: అగాథియా (7.50)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.40)

స్ర్కీన్-2 : శబ్దం (10.05)
: చావా (హిందీ) (1.10, 7.35, 10.55)
: మజాకా (4.30)

స్ర్కీన్-3 : రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.10)
: మజాకా (1.20)
: గ్యాంగ్స్ ఆఫ్ వసేపూర్ (హిందీ) (4.25)
: శబ్దం (7.40, 10.45)

స్ర్కీన్-4 : నేనెక్కడున్నా (10.45)
: గార్డ్ (1.25)
: చావా (హిందీ) (4.00)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (7.20)
: మజాకా (10.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : చావా (హిందీ) (11.00, 1.40, 4.40, 7.30, 10.20)

స్ర్కీన్-2 : అగాథియా (10.50)
: మజాకా (1.30, 7.35, 10.30)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (4.40)

స్ర్కీన్-3 : గార్డ్ (11.00)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (1.40, 7.30)
: శబ్దం (4.40, 10.20)

దేవి : మజాకా (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : చావా (హిందీ) (11.00, 2.00, 6.00, 9.00)

విజయ్ : సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)

లలితామహాల్ : తండేల్ (11.30, 2.30, 6.30, 9.30)

- నిజామాబాద్ అర్బన్